# విద్య పేరుతో దోపిడీ..!

**● ప్రైవేట్ పాఠశాలల ఫీజుల మోతతో విలవిల్లాడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు ● అడ్మిషన్ నుంచి పుస్తకాల వరకు భారీ వసూళ్లు ● పిల్లల చదువుల కోసం అప్పుల బాట పడుతున్న తల్లిదండ్రులు ● పట్టించుకోని విద్యాశాఖ అధికారులపై విమర్శలు**




**తొలి అక్షరం/ఏన్కూర్ జూన్ 20:** విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చుకున్న కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తల్లిదండ్రుల జేబులకు చిల్లు పెడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో అడ్మిషన్ ఫీజులు, ట్యూషన్ ఫీజులు, పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు, ట్రాన్స్‌పోర్ట్ పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**ఫీజుల మోత... తల్లిదండ్రులకు గుదిబండ**

రోజువారీ కూలి పనులు, చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించే తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు పిల్లలు చదువుతున్నట్లయితే ఫీజుల భారం మరింత పెరిగి కుటుంబ ఆర్థిక పరిస్థితిని కుదేలు చేస్తోందని వాపోతున్నారు. "పిల్లల భవిష్యత్తు కోసం ఎంత కష్టమైనా భరిస్తున్నాం.. కానీ ప్రైవేట్ పాఠశాలలు మా బలహీనతను అవకాశంగా మార్చుకుంటున్నాయి" అని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలు ఎక్కడ..? అధికారుల పర్యవేక్షణ ఏది..?**

ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు పలు మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు వాటిని పట్టించుకోకుండా ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఫీజుల వివరాల్లో పారదర్శకత లేకపోవడం, అదనపు ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేయడం, నిర్దిష్ట దుకాణాల నుంచే పుస్తకాలు, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేయడం వంటి అంశాలు తల్లిదండ్రులను ఇబ్బందు లకు గురిచేస్తున్నాయి. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**"విద్య హక్కు.. వ్యాపారం కాదు"**

పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే పేరుతో పేదల రక్తాన్ని పీల్చే విధంగా ఫీజులు వసూలు చేయడం సమంజసం కాదని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యను వ్యాపార వస్తువుగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరించాలని కోరుతున్నారు. పిల్లల భవిష్యత్తుతో వ్యాపారం చేస్తున్న ఫీజుల దందాపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# వడ్డేకొత్తపల్లిలో ఘనంగా యోగా డే వేడుకలు

**● ఆరోగ్యకరమైన జీవితానికి యోగ ఎంతో అవసరం: సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు**




**పెద్దవంగర, జూన్ 21, (తొలి అక్షరం):** దైనందిన జీవితంలో ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి యోగ ఎంతో అవసరమని వడ్డేకొత్తపల్లి సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు అన్నారు. ఆదివారం పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుర్వేదిక్ డాక్టర్ రవికుమార్, యోగ ఇన్స్ట్రక్టర్ కేశబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో యోగ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీనివాస్ విద్యార్థులతో పాటు యోగ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు వివిధ యోగాసనాలు చేయించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ మాట్లాడుతూ, 2015 జూన్ 21 నుంచి అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం ప్రారంభమైందన్నారు..ప్రతి రోజు క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు శారీరక శ్రమకు అలవాటు పడని వారు నిత్యం యోగ చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తి పెరిగి చదువులో మెరుగైన ఫలితాలు సాధించగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రగొర్ల రమేష్, వార్డు సభ్యులు డాక్టర్ కుమ్మరి రామ్మూర్తి, పల్లె దావఖాన వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఫార్మాసిస్ట్ కిషన్, ఆర్ఎంపీ డాక్టర్ సదానందం,మాజీ ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, అంగన్వాడి టీచర్ సుకన్య, ఆశా వర్కర్ హేమలత, యూత్ నాయకులు బొల్లు సతీష్, కేశబోయిన అజయ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** రామన్నపేట మండలం జూనియర్ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి యోగా కార్యక్రమంలో యోగా గురువు బొడ్డుపెల్లి సైదులు మరియు బిజెపి నకిరేకల్ ఇన్చార్జి నకిరేకంటి మొగులయ్య రామన్నపేట మండల సర్పంచ్ గరిక. సత్యనారాయణ మాట్లాడుతూ నిత్య జీవితంలో మనమందరము యోగ నీ ఒక భాగంగా ప్రాక్టీస్ చేసుకుంటూ పోతే చాలా రకాల వ్యాధులని నివారించుకోవచ్చు మానసిక ప్రశాంతతని కూడా పొందవచ్చు యోగా ద్వారా పిల్లలలో మానసిక వికాసం అధిక ఒత్తిడి నుంచి విముక్తి వస్తుంది.రానున్న రోజులలో పిల్లలకి యోగా ఒక క్రీడగా పోటీలకి పాల్గొనడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది ఎందరో యోగులు ఋషులు సిద్ధించి సాధించిన ఈ యొక్క యోగ ప్రపంచ మానవాళికి ఎంతో ఉపయోగకరమని చెప్పారు ఈ కార్యక్రమంలో స్టేట్




కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య మండల ఇంచార్జ్ కొరివి శంకర్ మిరియాల మల్లేష్ దావూరి వెంకటేష్ కట్ట యాదయ్య మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ నరసింహా పొట్టబత్తుల వెంకన్న గోపగోని అశోక్ ఏనూతుల సురేష్ మేడి పరశురాం చిన్నపాక స్వామి వీరమల్ల గణేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై రిబ్బన్ కట్ చేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బంజర్ పల్లి గ్రామ వాస్తవ్యులు ఓర్రె అంబిక బాబుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమనికి హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేసిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండలఅధ్యక్షులు లావుడ్యా తిరుమల్ బంజర్ పల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ మండల ఎస్సీల అధ్యక్షులు భాను ప్రకాష్ తడుగుల సంబరాజు ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు వార్డ్ మెంబర్లు మౌనిక రాజకుమార్, ఉప స్వామి, శ్రీనివాస్ , మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు జనగాం వెంకటేశ్వర్లు, పొన్నాల స్వామి, జనగాం శ్రావణ్ కుమార్, రవి, యార నాగరాజు, ముసుకు ప్రతాప్ కృష్ణంరాజు ఎరుకల రాజు గూడ కృష్ణ పొన్నాల మల్లయ్య భాస్కర్ గణేష్ శంకర్ రాజేష్ మాచర్ల భాస్కర్ స్వామి తాడుగు ల వీరస్వామి సాంబరాజు ముష్కు శీను విజేందర్ యార యాకయా తదితరులు పాల్గొన్నారు.

# శివరాం రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బద్దుల



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** నల్గొండడిఎస్పి శివరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన రామన్నపేట మాజీ వైస్ ఎంపీపీఉమారమేష్ యాదవ్

# అవగాహన కార్యక్రమం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేటలో విద్యార్థులకు యోగపట్ల అవగాహన కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండడానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేయడమే కాకుండా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది..ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి డాక్టర్ పి. వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ అధికారి ఎం. అనిత, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. చిన్నబాబు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమతో పాటు అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిలపక్షాల విజయం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** అఖిలపక్ష ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల క్రితం కాలుష్యకారక సిమెంట్ ఫ్యాక్టరీ ని రద్దు చేయాలని అఖిలపక్ష ఆధ్వర్యంలో అన్ని పార్టీల వారు మహిళలు విద్యార్థులు ,యువకులు, అన్ని వర్గాల వారు కొట్లాడి ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో వ్యతిరేకించి అంబుజా గో బ్యాక్ అనే నినాదాన్ని గట్టిగా వినిపించి ఫ్యాక్టరీని రద్దు అయ్యే విధంగా చేశామని, దానికి నిన్న అధాని కంపెనీ వారు కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ సమక్షంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేశామని, దానికి బదులుగా డ్రైఫోర్ట్ లాజిస్టిక్ కంపెనీని నెలకొల్పి స్థానికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఈ ప్రాంత అభివృద్ధికి కూడా సహాయం చేస్తామని అదాని కంపెనీ ప్రతినిధులు అందరి సమక్షంలో మాటిచ్చారని అన్నారు... ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ మాట్లాడుతూ అంబుజా ఫ్యాక్టరీని నెల కొల్పకుండా పోరాడి విజయం సాధించినందుకు అఖిలపక్ష నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు...

# సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్‌ని పరామర్శించిన సర్పంచ్ల బృందం

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 21:**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరపల్లి మాజీ సర్పంచ్ బోడ లింగం గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నెక్కొండ తండా సర్పంచ్ బానోత్ రవికుమార్ నక్కలగుట్ట తండా సర్పంచ్ రవీందర్ చిన్నకోర్పుల్ సర్పంచ్ బానోత్ బద్రు –అనిత వెంకట్ నాయక్ తండ సర్పంచ్ మాలు నాయక్ గోట్లకొండ సర్పంచ్ భూక్య జనార్ధన్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ రమేష్ బాబు శంకర్ మరియు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 21:** రామన్నపేట(మం) వెల్లంకిలో జినుక అనిత భర్త శ్రవణ్ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి ఆమె స్నేహితులైన ఎస్ ఎస్ సి 2012-13 బ్యాచ్ రూ.26,000 ఆర్థిక సాయం అందజేసింది. భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్నేహమంటే కేవలం కలిసి చదువుకోవడమే కాదు, ఆపత్కాలంలో ఆపన్న హస్తం అందించడమని చాటిచెప్పారు. ధైర్యంగా ఉండాలని మిత్రులందరి తరఫున వెన్ను తట్టారు. కాగా వారిని గ్రామస్థులు, పలువురు అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్, సర్పంచుల బృందం



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 21:**
వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మూడు తండ సర్పంచ్ బోడ బాలు నాయక్ మేనకోడలు వివాహానికి హాజరై నూతన వధూవరులైన అంజలి వెడ్స్ రాజును ఆశీర్వదించిన సర్పంచ్ల బృందంనెక్కొండ మండలంలోని మూడు తండా గ్రామపం చాయతీలో జరిగిన విహ వేడుకల్లో పాల్గొని నూతన వధువులైన అంజలి రాజు దంపతులను ఆశీర్వ దించిన మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్,నెక్కొండ సర్పంచ్ బానోత్ రవికు మార్ గుట్లకొండ సర్పంచ్ జనార్ధన్ వెంకట్, తండా సర్పంచ్ మాలు నక్కలగుట్ట తండ సర్పంచ్ రవీం దర్ చిన్న గ్రామ సర్పంచ్ బానోత్ అనిత బద్రునాయక్ చెరువు ముందరి తండా సర్పంచ్ కున్సోత్ మంగమ్మ శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడా ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 21:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పెద్దకోర్పోల్ గ్రామ వాస్తవ్యులు గంట అనిత సజ్జన్ ల దంపతుల కుమార్తె సారి ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘునాద్, కార్యదర్శి కర్ర చెన్నారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, కిసాన్ సెల్ మండలఅధ్యక్షులు గై లక్ష్మన్,పొనుగోటి సురేష్,పెద్దకొర్పొల్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బీమన్నా,బొడ్డుపల్లి యాదగిరి,బొడ్డుపల్లి నరేష్ తోకల కుమార్ గై రాజేందర్ బాధవత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ థెరిస్సా స్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

- సెయింట్ తెథెస్సా హై స్కూల్ ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ చల్లా మమత- యాకూబ్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 21:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని సెంట్ తెథెస్సా హైస్కూల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థినీ, విద్యార్థులతో యోగా ఆసనాలతో పాఠశాలలోని విద్యార్థులందరినీ యోగా దినోత్సవం సందర్భంగా హాజరు పరిచి యోగా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, ప్రత్యేకతను సెయింట్ థెరిస్సా ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ చల్లా మమత -యాకూబ్ రెడ్డి విద్యార్థి విద్యార్థులకు, యోగా యొక్క ప్రాముఖ్యతను యోగా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులందరూ, విద్యతో పాటు సర్వతో అభివృద్ధిని సాధించాలంటే ఆయురారోగ్యాలను, వ్యక్తిగత పరిశుభ్రతను వ్యక్తిగత వ్యాయామం,యోగా అవలంబించాలని విద్యార్థిని,విద్యార్థులకు తెలియపరచడం జరిగింది. ప్రతి విద్యార్థి యోగాసనాలను,మెడిటేషన్, ద్వారా ఏకాగ్రతను చదువు పైన కేంద్రీకరించినట్లయితే,అద్భుతమైనటువంటి ఫలితాలను సాధించవచ్చని ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ముత్తినేని రమేష్, మాలోత్ దేవేందర్, ఉడుగుల శ్రీకాంత్ , కోయిడ సుధాకర్, మాధవి, ప్రశాంతి, మౌనిక, అనిత, శ్రావణి, లావణ్య, ప్రభావతి, కుమార్, హుసేన్, సురేశ్ , రజిత, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

- యోగాతో ఆరోగ్యవంతమైన జీవన విధానం సాధ్యం
- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షాద్ నగర్ పట్టణ న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్యర్యంలో స్థానిక పరిగి రోడ్ సత్యనారాయణ స్వామి టెంపుల్ గ్రౌండ్ లో కుంగ్ ఫు విద్యార్థులతో కలిసి యోగ దినోత్సవం జరిపారు.ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ యోగా అనేది భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన గొప్ప జీవన విధానమని పేర్కొన్నారు. నిత్యం యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. ప్రస్తుతం మారుతున్న జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని సూచించారు.యువత, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తోందని పేర్కొంటూ మండల ప్రజలందరికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




# టీఎస్ ఆర్‌జెసిలో ఇంటర్మీడియట్‌లో 990 మార్కులు

## - రాష్ట్రస్థాయి ర్యాంకును సాధించిన జాహ్నవి ని సన్మానించిన నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్








**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 21:**వరంగల్ జిల్లా మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పీఎం శ్రీ టి.జి.ఆర్.ఎస్ అండ్ జెసి గర్ల్స్ నెక్కొండ పాఠశాలలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి భుక్య రవికుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీ పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఒత్తిడి తగ్గడం, శారీరక దృఢత్వం కలగడంతో పాటు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయని వివరించారు. అలాగే విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని, తద్వారా పాఠశాలకు, ఉపాధ్యాయులకు, వారి తల్లిదండ్రులకు, గ్రామానికి, తెలంగాణ రాష్ట్రానికి, పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. అలాగే గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చొరవతో టీ జి ఆర్ ఎస్ పాఠశాల,కళాశాలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా టి జి ఆర్ ఎస్ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి లో ర్యాంకు సాధించి 990 మార్కులు పొందిన ఎంపీసీ విద్యార్థిని కుమారి ఎం. జాహ్నవి తనతండ్రి భాస్కర్ ను నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఎంఈఓ రవికుమార్, ప్రిన్సిపాల్ మమతలు మేమెంటో,శాలువాతో ఘనంగా సన్మానించడం తో పాటు ఉత్తమ విద్యను అందించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పీఎం శ్రీ టి జి ఆర్ ఎస్ & జే సి గర్ల్స్ నెక్కొండ ప్రిన్సిపల్ శ్రీమతి మమతా గారు, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్ యాదవ్, వార్డు సభ్యులు ముద్ర బోయిన శ్రీకాంత్, నాయకులు లావుడియా తిరుమల్ చౌహన్, ఆవుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కమల కుమారీ, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, మరియు పాఠశాల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ప్రేమకు ప్రతిరూపంగా ఫాదర్స్ డే వేడుకలు

**కేక్ కట్ చేసి తండ్రిపై అపారమైన ప్రేమను చాటిన హరినాథ్, ఆశ**

**తల్లిదండ్రుల త్యాగాలను గుర్తుంచుకోవాలని చిన్నారుల సందేశం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి జూన్ 21:** ఫాదర్స్ డే సందర్భంగా తొలి అక్షరం సీనియర్ రిపోర్టర్ తాడూరి సంపత్ ఆయన కుమారుడు తాడూరి హరినాథ్, కుమార్తె తాడూరి ఆశ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తండ్రిపై తమకున్న ప్రేమ, గౌరవం, అభిమానాలను హృదయపూర్వకంగా వ్యక్తం చేశారు.పిల్లల ఆనందాన్ని చూసి తాడూరి సంపత్ భావోద్వేగానికి గురయ్యారు. జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ, కుటుంబ సంతోషం కోసం నిరంతరం శ్రమించే తండ్రి త్యాగాలకు ఇది చిన్న గుర్తింపని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పిల్లల విజయం, ఆనందమే తండ్రికి నిజమైన బహుమతి అని వారు తెలిపారు.ఈ సందర్భంగా హరినాథ్, ఆశ మాట్లాడుతూ తమ తండ్రి తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ మంచి వ్యక్తులుగా ఎదగాలని సంకల్పించామని చెప్పారు. తండ్రి ప్రేమ, క్రమశిక్షణ, మార్గదర్శకత్వమే తమకు జీవితంలో గొప్ప బలమని పేర్కొన్నారు .కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఆప్యాయత, ప్రేమాభిమానాల మధ్య ఎంతో హృద్యంగా సాగింది. తండ్రి-పిల్లల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

- మోత్కూలగూడ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్

**తొలి అక్షరం/షాద్‌నగర్, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామ ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిళ్లు, అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి యోగా ఒక ఉత్తమ మార్గమని అన్నారు.నిత్యం కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన జీవితం గడపవచ్చని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, విద్యార్థులు మరియు వృద్ధులు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా మనసు, శరీరం, ఆత్మ మధ్య సమతుల్యతను కల్పించే జీవన విధానమని వివరించారు. ఆరోగ్యవంతమైన వ్యక్తులే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని పేర్కొన్న ఆమె, ప్రతి ఒక్కరూ యోగా సాధనను అలవాటు చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు కుటుంబ సభ్యులను కూడా యోగా వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని యోగా యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా నందిగామ మండలం మోత్కూలగూడ గ్రామ ప్రజలందరికీ మరోసారి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




# అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు

**బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శీను)**

**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ (సదర్ శీను) హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే గొప్ప సాధనమని అన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన జీవితం గడపవచ్చని సూచించారు.ప్రతి ఒక్కరూ యోగా సాధనను అలవాటు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని,



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

